క్లుప్తంగా

నేడు పల్లవోలులో వైద్య శిబిరం

చాపాడు: మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ తెలిపారు. గ్రామంలో విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనం వద్ద ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని పల్లవోలు గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ఆదిత్య హృదయ హోమం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 9 గంటలకు ఆదిత్య హృదయ హోమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ తన సొంత నిధులతో ఈ హోమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

శేషవాహనంపై ఆదిచెన్నకేశవస్వామి



స్వామి వారి గ్రామోత్సవాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి

బద్వేలు అర్బన్: మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత ఆదిచెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ వాకమళ్ల రంగారెడ్డి, వైస్‌చైర్మన్ చెన్నకృష్ణారెడ్డి, సభ్యులు వాకమళ్ల నారాయణరెడ్డి, వసుంధరమ్మ, సుశీలమ్మ, కృష్ణకుమారి, శివరామిరెడ్డి, శేషారెడ్డి, వెంకటసుబ్బయ్య, రామచంద్ర, రఘురామిరెడ్డి, ఆలయ అర్చకులు రమేష్ శర్మ, సత్యనారాయణశర్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అనాథ వృద్ధుడికి అంత్యక్రియలు



అనాథ వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న వివేకానంద ఫౌండేషన్ ప్రతినిధులు

కాశినాయన: మండలంలోని ఓబుళాపురం సగిలేరు ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో దానమయ్య అనే అనాథ వృద్ధుడు మృతి చెందగా.. వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే బద్వేలు పట్టణంలోని గుప్తానగర్‌లో దానమయ్య అనే వృద్ధుడు అనారోగ్యంతో బాధపడడాన్ని గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధ.. వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డికి సమాచారం అందించారు. స్పందించిన రామకృష్ణారెడ్డి వృద్ధుడిని ఆశ్రయం కల్పించారు. ఆరోగ్యం క్షీణించి వృద్ధుడు ఆదివారం మృతి చెందాడు. ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు సుంకే వెంకటేశ్వర్లు, చిన్ని, సునీల్‌కుమార్, దాదాన ప్రభాకర్‌రెడ్డి, వివేకానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోటి తలంబ్రాల శోభాయాత్ర



గోటి తలంబ్రాలను శోభాయాత్రగా ఒంటిమిట్టకు తరలిస్తున్న దృశ్యం

బద్వేలు అర్బన్: ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయంలో సోమవారం జరగనున్న సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన పలువురు సగర కులస్తులు ఎంతో నిష్టతో తయారు చేసిన గోటి తలంబ్రాలను, పట్టువస్త్రాలను ఆదివారం శోభాయాత్రగా ఒంటిమిట్టకు తరలించారు. స్థానిక ఎగువ బ్రాహ్మణవీధిలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సిద్దవటం రోడ్డులోని రామాలయం మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ కూరాకు చిన్నవెంకటయ్య, పోస్టుమాస్టర్ సుబ్బరాయుడు, సగర సంఘం నాయకులు పిల్లిబోయిన శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ సుబ్బరాయుడు, మాజీ సర్పంచ్ రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మవద్దు

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన జగనన్న
- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

రాజుపాళెం: ఎన్ని ఆటంకాలు వచ్చినా జగనన్న ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధపు హామీలను నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ కడప ఎంపీ అభ్యర్థి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమన్నారు. ప్రస్తుతం జరిగే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆయన హామీలను గుప్పిస్తున్నారే తప్ప ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆధునిక హంగులతో రూ.55 కోట్లతో కూరగాయల మార్కెట్ రూపుదిద్దుకుంటోందన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకోసం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. పేదలకు అందించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నియోజకవర్గ అభివృద్ధికి చేసిన మేలును తెలపాలని చెప్పారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మండలంలోని కొట్టాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం, రామాలయాల్లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ, ఎమ్మెల్యేకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, నారపురెడ్డి, రంగారెడ్డి శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాజుపాళెంలోని అడ్వకేట్ చంద్రశేఖర్‌రెడ్డి ఇంటి వద్దకి ఎంపీ, ఎమ్మెల్యే వెళ్లారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు అంజనీకుమారి, మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, ఆయా గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించండి

ప్రొద్దుటూరు: జగనన్నను మళ్లీ గెలిపించాలని ఎంపీ, కడప వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రజలను కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డులో ఆదివారం ఉదయం ఎంపీ, ఎమ్మెల్యే కోదండరామాలయంలో పూజలు చేసిన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలోనే ప్రొద్దుటూరు అభివృద్ధి జరిగిందని తెలిపారు. జిల్లా వాసి ముఖ్యమంత్రి అయితే మనందరికి ఉపయోగం ఉంటుందన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకుడు శేగిరెడ్డి గంగిరెడ్డి, గంగాధర్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. ప్రచారంలో కౌన్సిలర్ బలిమిడి వెంకటలక్ష్మి చిన్నరాజు, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి లక్కిరెడ్డి పవన్‌రెడ్డి, జయరామిరెడ్డి, గంగాధర్‌రెడ్డి, మునిరెడ్డి, గురుశేఖర్, రామచంద్రారెడ్డి, మేరువ పెంచలయ్య, సాయికృష్ణ, గురివిరెడ్డి, నారాయణరెడ్డి, రామిరెడ్డి, మీగడ చంద్ర, రామమునిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే ప్రచారం

ప్రొద్దుటూరు మండలంలోని కొత్తపల్లె గ్రామంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రాదరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంవీఆర్ తనయుడు మల్లెల మురళీధర్‌రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గోపాల్, బాషా, పంచాయతీ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

భవన నిర్మాణ కార్మికులందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. రామేశ్వరంలో ఆదివారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. విద్య, వైద్యం, ఇళ్ల నిర్మాణం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేసిందన్నారు. కార్మికులందరూ జగనన్నకు అండగా నిలబడాలని కోరారు. మళ్లీ జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో కార్మిక సంఘం కన్వీనర్ పద్మవీరన్న, అధ్యక్షుడు గుండ్లదుర్తి రామాంజనేయరెడ్డి, గౌరవాధ్యక్షుడు తమటం చెన్నారెడ్డి, కార్యదర్శి సుమన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుజ్జల ఓబులేసు, వర్కింగ్ ప్రెసిడెంట్ భైరవ, శ్రీనివాసయాదవ్, గురుమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు రాచమల్లు నామినేషన్

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రొద్దుటూరు అసెంబ్లీ అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోమవారం ఉదయం నామినేషన్ వేయనున్నారు. ఉదయం 10 గంటలకు సుబ్బిరెడ్డి కొట్టాలలోని శ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తమ నామినేషన్ పత్రాలను సమర్పించనున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు.

నాడు దర్భరం.. నేడు సుగమం



వర్షపు నీటితో ఉన్న వీధిని అధికారులతో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి (ఫైల్)



నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుపై వెళ్తున్న విద్యార్థులు

చాపాడు: మండల పరిధిలోని ఖాదర్‌పల్లె గ్రామస్తులు వర్షాకాలం వచ్చిందంటే చాలు హడలిపోయేవారు. గ్రామంలోని పలు వీధుల్లో వర్షం నీరు రోజుల తరబడి నిలిచిపోయేది. దీంతో దుర్వాసన, దోమల బెడదతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. అయితే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి గ్రామంలో పర్యటించి ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల డీఎంఎఫ్ నిధుల ద్వారా రూ.40 లక్షలతో 270 మీటర్ల పొడవునా సీసీ రోడ్డు వేసినట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ దాదాబాషా తెలిపారు. వర్షపు నీటితో చాలా ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు సమస్య పరిష్కారమైందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అభయ ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట ఉత్సవాలు

పోరుమామిళ్ల: పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట, పూజా కార్యక్రమాలు 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం తెలిపింది. ఈనెల 22 నుంచి 24 వరకు ప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సోమవారం ఉదయం గణపతిపూజ, ఆచార్యాది ఋత్విక్‌వరణం, దీక్షా ధారణం, అఖండ దీపప్రజ్వలనం, సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురారోపణం, అగ్ని ప్రతిష్ట, నూతన విగ్రహ జలాధివాసం జరుగుతుందన్నారు. 23న మంగళవారం ఉదయం యంత్రాభిషేకం, విగ్రహానికి పంచామృతాభిషేకం, రుద్రస్వాహాకార హోమం జరుగుతుందని, సాయంత్రం మహాస్నపనం, ధాన్యాధివాసం, దీక్షాహోమం జరుగుతుందన్నారు. 24వ తేదీ బుధవారం యంత్రప్రతిష్ఠ, శాంతి పౌష్టిక హోమం, ప్రాణప్రతిష్ఠ, కుంభాభిషేకం తదితర పూజాకార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉదయం 10–30 గంటలకు శ్రీ స్వామి శివరామానంద సరస్వతిచే శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ట జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

40 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు

ఖాజీపేట: ఖాజీపేటలోని అగ్రహారంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జున, మాకం చంద్ర, చెన్నకృష్ణారెడ్డి, సుధాకర్‌తో పాటు 40 కుటుంబాలు వైఎస్సార్ పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అర్హత కల్గిన అందరికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేశారని తెలిపారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సీఎం జగన్ పేదలకు అండగా నిలిచారని కొనియాడారు. అందుకే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, అగ్రహారం నాయకుడు జంగిటి శివ పాల్గొన్నారు.


సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి

ఖాజీపేట: అర్హులందరికి సంక్షేమ ఫలాలను అందించిన ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, తనయుడు శెట్టిపల్లి అశోక్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఖాజీపేట మేజర్ పంచాయితీలో నంది పాడు కాలనీ, పేరారెడ్డి కొట్టాలు, బుడ్డాయపల్లె, చెర్లోపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఆయన పేదల పక్షాన నిలిచారని ప్రశంసించారు. అన్న వర్గాల సంక్షేమానికి ఆయన పాటుపడ్డారని తెలిపారు. అందుకే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎంను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, పుల్లూరు మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్, సర్పంచ్ యన్నం రాణెమ్మ, వైస్ ప్రెసిడెంట్ హఫీజుల్లా, దుంపలగట్టు నాయకుడు రెడ్యం రామకృష్ణారెడ్డి, ఆంజనేయకొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీటెక్ రవి బలవంతంగా కండువాలు వేశాడు

లింగాల : తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బిటెక్ రవి తమ ఊరికి ప్రచారానికి వచ్చి తమకు బలవంతంగా కండువాలు వేశారని లింగాల మండలం రామెట్లపల్లె గ్రామానికి చెందిన చల్లా గురుప్రసాద్, గురునాథ్‌లు ఆదివారం లింగాల మండలం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి విన్నవించారు. వైఎస్ అభిషేక్ రెడ్డి వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము మొదటి నుంచి వైఎస్ కుటుంబ అభిమానులమన్నారు. వైఎస్ అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ నాయకులు ఇలా బలవంతంగా ప్రజలను ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు



ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నుంచి మే 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. సోమవారం సంకల్పం, ధ్వజారోహణ, 23న శివపార్వతుల కల్యాణం, 30న రథోత్సవంతో పాటు రోజు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

కడప కార్పొరేషన్ : ఎన్నో సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, కడప మేయర్ కె. సురేష్ బాబు కోరారు. స్థానిక 10వ డివిజన్‌లోని ముత్రాసుపల్లెలో ఆదివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ

బద్వేలు అర్బన్: బద్వేలు నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆకుల వెంకటరమణ సూచించారు. ఆదివారం పట్టణంతో పాటు మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్, మంచి నీటి సౌకర్యం, చలువపందిళ్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు దివ్యాంగుల కోసం ర్యాంప్‌లు ఏర్పాటు చేసి వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే ఓటర్లకు ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు మధుసూదన్ రావు, మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



ప్రత్యేక అలంకరణలో సీతారామలక్ష్మణులు

రాజుపాళెం: మండలంలోని కొట్టాల గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన శివాలయం, రామాలయాల్లో విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను తిలకించారు. అనంతరం ఆలయంలో సీతారాముల, శివపార్వతుల కల్యాణోత్సవం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

పేదల పక్షపాతి జగనన్న



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : పేదల పక్షపాతి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజద్‌బాషా కోరారు. స్థానిక 21వ డివిజన్‌లోని ఎర్రముక్కపల్లెలో, సాయంత్రం 22వ డివిజన్ రాజారెడ్డి వీధిలో ఆదివారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ప్రవేశించిన ఉప ముఖ్యమంత్రికి వైఎస్సార్‌సీపీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి నాగేంద్ర ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే వైఎస్ జగన్‌కు ఓటేయాలన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి అత్యంత పారదర్శకంగా పేదల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమంతో పాటు సచివాలయాలు, ఆర్‌బీకే సెంటర్లు, నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి అభివృద్ధికి అంతే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఆరోగ్యశ్రీలో 3500 వ్యాధులను చేర్చి, ఆ పథకం వర్తించని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కోట్ల రూపాయలు సాయం చేసిన పెద్ద మనసు వైఎస్ జగన్‌దని తెలిపారు. మనసున్న ముఖ్యమంత్రిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు.

ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తాం



బి.కోడూరు: ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



శివరామకృష్ణనగర్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిత్యరెడ్డి

- ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బి.కోడూరు: బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డిలను ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బద్వేలు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. బి.కోడూరు మండలానికి వరప్రదాయని అయిన లోయర్ సగిలేరు ప్రాజెక్టు ఆధునీకరణ పనులు చేశారన్నారు. ప్రత్యేక చొరవతో బద్వేలు నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో పాటు గోపవరం వద్ద సెంచరీ పానెల్స్ పరిశ్రమను ఏర్పాటు చేసి సుమారు 3 వేల మందికి యువతకు ఉద్యోగాలు కల్పించారని గుర్తుచేశారు. బి.కోడూరు మండలంలో లో ఓల్టేజీ సమస్య లేకుండా ఉండేందుకు నాలుగు 33/11 కె.వి. సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. దీంతో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అవుతోందని చెప్పారు. రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఇప్పుడు అమలవుతున్న పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అందిస్తారని, దీంతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు యోగానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండావెంకటరామిరెడ్డి, రమణారెడ్డి, దేవినేని సుబ్బరామిరెడ్డి, కె.వెంకటసుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే డాక్టర్ సుధ నామినేషన్

బద్వేలు అర్బన్: బద్వేలు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సుధ సోమవారం నామినేషన్ వేయనున్నారు. ఉదయం 9 గంటలకు స్థానిక సిద్దవటం రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద గల రామాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీతో వచ్చి స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పిస్తారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొంటారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలిరావాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కోరారు.

జయప్రదం చేయండి

గోపవరం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ నామినేషన్ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9–30 గంటలకు బద్వేలు మార్కెట్‌యార్డు నుంచి భారీ ర్యాలీతో ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి వెళుతున్న సందర్భంగా ప్రతిఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బద్వేలు నియోజకవర్గంలో జరిగిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని మరోసారి ఆశీర్వదించాలని ఆ పార్టీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో గల విద్యానగర్, శివరామకృష్ణనగర్‌లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు దుద్దుకూరు సత్యనారాయణ, చెన్నయ్య, రమేష్‌బాబు, శ్రీనివాస్‌యాదవ్, పల్లెసుబ్బారెడ్డి, మౌలాలి, రమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, షఫి, సాంబశివారెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు బుర్రిరాజాయాదవ్, నాయకులు జయరామ్‌యాదవ్, రమణయాదవ్, సంటెయ్యయాదవ్, యర్రగొల్లసుధాకర్, యువజన విభాగం నాయకులు తుమ్మిశెట్టిసునీల్, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

అట్లూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డిని గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని ఆకుతోటపల్లె, చింతువారిపల్లె, అగ్రహారం, చలంగారిపల్లె గ్రామాల్లో ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బోవిళ్ల చిన్నసూరారెడ్డి, సిద్దవటం పెంచల్‌రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండామాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాలప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరి రామకృష్ణారెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండామల్లికార్జునరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మన్నెం మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ యల్లమ్మ, మండల నాయకులు పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, సుబ్బరాయుడు, వీరారెడ్డి, ఓబుల్‌రెడ్డి, రమణయ్య, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి చేశాం.. ఆదరించండి

కాశినాయన: పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రతిఒక్కరికి మేలు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని దేవసాని ఆదిత్యరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పాపిరెడ్డిపల్లె, చెన్నవరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, స్థానిక సర్పంచ్ జయమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు పంగాగురివిరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, రాజారెడ్డి, సి.గణేష్, విజయన్న, కొండారెడ్డి, మోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కర్ణమయ్య, గురయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.